# జుంటుపల్లి రామస్వామి దేవాలయంలో టెంకాయల వేలం

**యాలాల (మార్చి 21) ప్రజా జ్యోతి** మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం జుంటుపల్లి రామస్వామి దేవాలయంలో సోమవారం తేది 23-03-2026 న టెంకాయల వేలం నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో రాజేందర్ రెడ్డి, దేవాలయ ఫ్యామిలీ ఫౌండర్ సభ్యులు రాధిక రామారావు తెలిపారు. ఈ వేలంలో భక్తులు భారీ సంఖ్యలో పాల్గొనాలని వారు సూచించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,వేలం ద్వారా వచ్చే ఆదాయాన్ని ఆలయ అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణకు వినియోగించనున్నట్లు తెలిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై భక్తిశ్రద్ధలతో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఇలాంటి వేలం కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా ఆలయానికి ఆదాయం పెరుగుతోందని నిర్వాహకులు పేర్కొన్నారు.



జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ఆదివారం 22 మార్చి 2026 | www.prajajyothinews.com | పేజీలు :10



-బుక్కింగ్ కాకపాయే మెసేజ్ రాకపాయే!
-వంటగ్యాస్ సిలిండర్ కు బ్లాక్ లో బలే డిమాండ్!
-మరోసారి కట్టెల పోయి వైపు పల్లె ప్రజల చూపులు

# గ్యాస్ సిలిండర్ కోసం పడిగాపులు

**తాండూరు మార్చ్ 21 ప్రజా జ్యోతి :-** వంటగ్యాస్ సిలిండర్ కోసం పడరాని పాట్లు పడుతున్నామని వంటగ్యాస్ సిలిండర్ల లబ్ధిదారులు ఆవేదన వ్యక్తపరుస్తున్నారు. మొబైల్ వాడకమే రాని పల్లె ప్రజలకు బుకింగ్లు ఓటిపి లంటూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని చెప్తున్నారు. తాండూరు నియోజకవర్గంలో వంట గ్యాస్ వినియోగదారులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొం టున్నప్పటికీ పట్టించుకునే వారే లేరని ఆందోళన వ్యక్తుడుస్తున్నారు. ఆన్లైన్లో బుకింగ్ కాకపోతే సిలిండర్ ఇవ్వమని తెగేసి చెప్పిన ఏజెన్సీలను బ్రతిమాలు కొంటున్నారు వినియోగదారులు. సాంకేతిక లోపంతో వంట గ్యాస్ ఏజెన్సీ సర్వర్లు పనిచేయక పోవడంతో బుకింగ్ ప్రక్రియ పూర్తిగా స్తంభించిపోయింది. ఓకే నంబరుకు వేలాదిగా వినియోగదారులు బుకింగ్ కోసం ప్రయత్నించడంతో టోల్ ఫ్రీ నంబర్లు బిజీ బిజీగా వస్తున్నాయని చెబుతున్నారు. ఏజెన్సీల దగ్గర స్టాక్ నిలువలు కూడ తక్కువ ఉండడం దీనికి ప్రధాన కారణం కావచ్చు అనే సందేహాలు కూడా ఉన్నాయి. రంజాన్ పండగ సందర్భంగా శనివారం రోజు గ్యాస్ ఏజెన్సీ కార్యాలయం ముందు గంటల తరబడి వేచి చూడాల్సిన పరిస్థితి వచ్చిందని వినియోగదారులు చెప్తున్నారు. దీనిని ఆసరాగా తీసుకున్న కొందరు బ్లాక్ మార్కెట్ లో అధిక డబ్బులకు విక్రయిస్తున్నట్లు సమాచారం ఉంది. గల్ఫ్ దేశాలలో యుద్ధ ప్రభావం ఉండటంతో చమురు సరఫరాకు ఆటంకం కలగడం బ్లాక్ మార్కెట్ వ్యాపారులకు వరంగా మారిందని చెప్పొచ్చు. సాధారణంగా లభించే సిలిండర్ ధరను అక్రమార్కులు అవకాశం గా భావించి ఒక్కో గ్యాస్ సిలిండర్ రూ. 2 నుండి 3 వేలకు విక్రయించగా, కమర్షియల్ సిలిండర్ ధర రూ. 5 వేల నుంచి 6 వేల వరకు విక్రయిస్తున్నట్లు సమాచారం. ఓవైపు ఏజెన్సీల వద్ద స్టాక్ లేదని చెప్తూనే బ్లాక్ మార్కెట్లో ఇంత పెద్ద మొత్తంలో ఎందుకు లభిస్తుందని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఏదేమైనా పాలకులు, అధికారులు పట్టించుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# అక్రమంగా మహిళ భవన నిర్మాణ పనులు

- విఠలాపూర్ సర్పంచ్ పండుగ చెన్నయ్య..
- విఠలాపూర్ గ్రామంలో కక్ష్యపూరిత రాజకీయం..
- గ్రామంలో కక్ష్యపూరిత రాజకీయాలు సరికావు...
- బాధితుడు గురుకుంట నర్సింలు..




# ఘనంగా బుయ్యాని ప్రణయ్ రెడ్డి జన్మదిన వేడుకలు




బషీరాబాద్ మార్చి 21 ప్రజా జ్యోతి తాండూరు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి సోదరుడు సత్యనారాయణ రెడ్డి కుమారుడు బుయ్యాని ప్రణయ్ రెడ్డి జన్మదిన వేడుకలు శనివారం తాండూర్ పట్టణంలో ఘనంగా నిర్వహించారు. బుయ్యాని ప్రణయ్ రెడ్డి జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన బుయ్యాని బ్రదర్స్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఈ సందర్భంలో బషీరాబాద్ మండలం ప్రజా ప్రతినిధులు సొసైటీ మాజీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్, ఆత్మ కమిటీ చైర్మన్ శంకర్ రెడ్డి,మార్కెట్ వైస్ చైర్మన్ చందర్ నాయక్ సుధాకర్ రెడ్డి, సేవ్యనాయక్, జయరాం, జగదీష్, షేక్ సైబాన్, బషీరాబాద్ కాంగ్రెస్ పార్టీ మండల్ నాయకులు బుయ్యాని ప్రణయ్ రెడ్డిని కలిసి శాల్వాల్ తో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# టీజీఎస్ఈటి -2025లో గ్రామీణ విద్యార్థుల ఘన విజయం







# కుత్బుల్లాపూర్ లోని అర్హులైన ప్రతీ ఒక్కనిరుపేదకు సంక్షేమ పథకాలు అందించిన నాయకులు, మన ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్ మార్చ్ 21(ప్రజా జ్యోతి )** 131 – కుత్బుల్లాపూర్ డివిజన్ చింతల్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో నియోజకవర్గానికి చెందిన దాదాపు 16 మంది లబ్ధిదారులకు సుమారు 6.00 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీలో భాగంగా రెండవ రోజు జగద్గిరిగుట్ట, రంగారెడ్డి నగర్ డివిజన్లకు చెందిన మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ అధ్యక్ష, నాయకుల చేతులమీదుగా పంపిణీ చేశారు.

**126 - జగద్గిరిగుట్ట డివిజన్...**

జగద్గిరిగుట్ట డివిజన్ కు చెందిన 13 మంది లబ్ధిదారులకు సుమారు రూ. 4,39,500/– ల విలువ గల చెక్కులను మాజీ కార్పొరేటర్ జగన్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, శ్రీ వెంకటేశ్వర దేవస్థానము మాజీ చైర్మన్ వేణు యాదవ్, నాయకులు నాగరాజులు లబ్ధిదారులకు అందజేశారు.

**127 - రంగారెడ్డి నగర్ డివిజన్....**

రంగారెడ్డి నగర్ డివిజన్ కు చెందిన 3 మంది లబ్ధిదారులకు సుమారు రూ. 1,25,500/– ల విలువ గల చెక్కులను బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సుధాకర్, కార్తీక్ గౌడ్, బాలు నేత, ఎర్వ సాయి కిరణ్, శ్రీను లు అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ లోని అర్హులైన ప్రతీ ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించే నాయకులు, మన ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ అని, గత పన్నెండేళ్ళ కాలంలో కోట్లాది రూపాయల నిధులతో ప్రజలకు ఒకవైపు అభివృద్ధి, మరోవైపు సంక్షేమ పథకాలు అందించిన నాయకులు ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# హౌస్ లిస్టింగ్ సర్వే విధులు అనుభవం ఉన్న ఉపాధ్యాయులకే కేటాయించాలి..

### - పిఆర్ టియు తెలంగాణ జిల్లా గౌరవ అధ్యక్షులు కృపాల్ సింగ్ సోడి విజ్ఞప్తి..



**కాప్రా, మార్చి 21 (ప్రజాజ్యోతి).** భారత ప్రభుత్వ ఆదేశాల మేరకు 2026 మే 11 నుండి జూన్ 9 వరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించనున్న హౌస్ లిస్టింగ్ సర్వే (మొదటి విడత) విధులను, గతంలో కుల గణన సర్వేను విజయవంతంగా నిర్వహించిన ఉపాధ్యాయులకే ప్రాధాన్యంగా కేటాయించాలని పి ఆర్ టి యు తెలంగాణ జిల్లా గౌరవ అధ్యక్షులు కృపాల్ సింగ్ సోడి కోరారు. 2024 అక్టోబర్‌లో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన సామాజిక–ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ మరియు కుల సర్వే కార్యక్రమాన్ని అతి తక్కువ సమయంలో ఎలాంటి లోపాలు లేకుండా సమర్థవంతంగా పూర్తి చేసిన ఉపాధ్యాయులు ఈ సర్వేకు అనువైన వారని ఆయన తెలిపారు. ఈ ఉపాధ్యాయులు తమ స్థానిక పరిధిలోనే కుల గణన నిర్వహించిన అనుభవం కలిగి ఉండటంతో ఆయా గ్రామాల సామాజిక, భౌగోళిక పరిస్థితులపై సంపూర్ణ అవగాహన కలిగి ఉన్నారని పేర్కొన్నారు. ఈ అనుభవం దృష్ట్యా రాబోయే హౌస్ లిస్టింగ్ సర్వే విధులను కూడా వారికి అప్పగిస్తే ఎలాంటి అవాంతరాలు లేకుండా సమర్థవంతంగా నిర్వహణ సాధ్యమవుతుందని అభిప్రాయపడ్డారు. కాబట్టి, గతంలో సర్వే నిర్వహణలో ప్రతిభ కనబర్చిన ఉపాధ్యాయులకే హౌస్ లిస్టింగ్ సర్వే విధులను కేటాయించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

# జీడిమెట్ల విలేజ్ లోని శ్రీ వేంకటేశ్వర స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల కార్యక్రమంలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్ మార్చ్ 21(ప్రజా జ్యోతి )** కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని జీడిమెట్ల విలేజ్ లోని శ్రీ వేంకటేశ్వర స్వామివారి 22వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఈరోజు వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు ఈరోజు ముఖ్యఅతిథిగా మాజీ శాసనసభ్యులు శ్రీశైలం గౌడ్ హాజరయ్యి ఆ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆ కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు కృపా కటాక్షాలు, ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు...అనంతరం ఆలయంలో ఉన్నటువంటి ఆ పరమశివుడు నీ మరియు ఆంజనేయ స్వామి వారినీ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు..అనంతరం అర్చకులు ఆలయ కమిటీ సభ్యులు శ్రీశైలం గౌడ్ శాలువాతో సత్కరించి ఆ స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు...ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# ఎన్కేపల్లి గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతా

### - గ్రామ సర్పంచ్ బొమ్మిడి మైపాల్ రెడ్డి

### - సిసి రోడ్డును ప్రారంభించిన సర్పంచ్, ఉప సర్పంచ్

**చేవెళ్ల మార్చి 21(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మండలంలో ఎన్కేపల్లి గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి ఆదర్శంగా తీర్చిదిద్దుతానని సర్పంచ్ మైపాల్ రెడ్డి తెలిపారు. శనివారం గ్రామ పంచాయతీ ఆవరణలో సీసీ రోడ్డును సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. ఎమ్మెల్యే సహకారంతో గ్రామంలో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధి కోసం మరిన్ని నిధులు మంజూరు చేయాలని కోరగా, ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి నిధులు అందజేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. గ్రామ ప్రజల సహకారంతో అభివృద్ధిని మరింత వేగవంతం చేసి, గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్ది ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని సర్పంచ్ పేర్కొన్నారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.



# ఘనంగా రంజాన్ వేడుకలు

### - బిఆర్ఎస్ సీనియర్ నాయకులు జక్కిడి రఘువీర్ రెడ్డి



**ఎల్బీనగర్ ( ప్రజా జ్యోతి) ప్రతినిధి:** మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని పెద్ద మస్జిద్ లో పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా జరిగిన ప్రత్యేక ప్రార్థనలో పాల్గొని, ముస్లిం సోదరులకు హృదయపూర్వక రంజాన్ శుభాకాంక్షలు బిఆర్ఎస్ సీనియర్ నాయకులు జక్కిడి రఘువీర్ రెడ్డి తెలియజేశారు. రంజాన్ మాసం మనకు సహనం, కరుణ, మరియు పరస్పర గౌరవం యొక్క ప్రాముఖ్యతను గుర్తు చేస్తుంది. ఈ పవిత్ర సమయంలో ప్రపంచంలో జరుగుతున్న యుద్ధాలు, కలహాలు త్వరగా ముగిసి, శాంతి నెలకొనాలని మనస్ఫూర్తిగా ప్రార్థించడం జరిగింది. ప్రతి మనసులో ప్రేమ, ప్రతి ఇంటిలో ఆనందం, ప్రతి సమాజంలో సామరస్యం నెలకొనే రోజుల కోసం మనందరం కలిసి ముందుకు సాగుదాం. అని ఈ సందర్భంగా అన్నారు

# ముస్లిం సోదరులకు పవిత్ర రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన బికేఆర్



**కుత్బుల్లాపూర్ మార్చ్ 21(ప్రజా జ్యోతి )** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని గాగిల్లాపూర్ దుండిగల్ బహదూర్ పల్లి బరంపేట్ ఇందిరమ్మ కాలనీ సాయిబాబా నగర్ అపురూప కాలనీ షాపూర్ నగర్ ముస్లిం మైనార్టీ సోదరుల ఆహ్వానం మేరకు రంజాన్ వేడుకల్లో పాల్గొన్న బి కే ర్ ఫౌండేషన్ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకులు బొంగునూరి కిషోర్ రెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భక్తిశ్రద్ధలతో కఠినమైన ఉపవాస దీక్షలు ముగించుకొని ప్రేమ శాంతి పరస్పర సహకారం ఐక్యమత్యంతో పవిత్రమైన రంజాన్ పండుగ జరుపుకుంటున్న ముస్లిం సోదర సోదరీమణులందరికీ రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు ప్రతి ఒక్కరి జీవితాల్లో ఆనందం వెలుగులు నింపి అష్టైశ్వర్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని ఆ భగవంతుని కోరుకున్నానని తెలియజేశారు ఈ కార్యక్రమంలో వారితోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ కావలి గణేష్ ఏఆర్ సాధు యాదవ్ గజేంద్ర నర్సింహారెడ్డి, బైబడి సంతోష్ రెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

# కుత్బుల్లాపూర్ నియోజకవర్గం మైనారిటీ సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన కొలన్ హన్మంత్ రెడ్డి




**కుత్బుల్లాపూర్ మార్చ్ 21(ప్రజా జ్యోతి )** పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పలు కాలనీలలో ముస్లిం మైనారిటీ సోదరుల ఆహ్వానం మేరకు పాల్గొన్న నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి పండుగ ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పవిత్ర ఈద్ పర్వదినం ప్రతి ఒక్కరి జీవితాల్లో శాంతి, సౌభాగ్యం, ఐశ్వర్యం నింపాలని ఆకాంక్షించారు. సమాజంలో ఐక్యత, సహోదర భావం మరింత బలపడాలని కోరుకున్నారు.

## ముస్లిం సోదరులను కలిసి రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన జిల్లా గణేష్ నేత



**కూకట్ పల్లి, మార్చి 21 (ప్రజా జ్యోతి) :** శేర్లింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ శంశిగుడా ప్రాంతంలో గల ముస్లిం మైనారిటీ సోదరులను కాంగ్రెస్ సీనియర్ నాయకులు జిల్లా గణేష్ నేత కలిసి ఈద్ ఉల్ పితర్ రంజాన్ ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా గణేష్ మాట్లాడుతూ మైనారిటీ సోదరులు వారి కుటుంబ సభ్యులతో కలిసి అత్యంత పవిత్రంగా భావించే ఈ రంజాన్ నెల మొతం భక్తి శ్రద్ధలతో ఉపవాస దీక్ష నిర్వహిస్తూ వారి అల్లను వేసుకోవడం జరుతుందన్నారు. ఈ శుభసందర్భంలో రంజాన్ నెల పూర్తి చేసుకొని ఒకరిని ఒకరు కలుసుకొని ఈద్ ముబారక్ చెప్పుకోవడం అనవహితి కనుక నేను ఈ రోజు పలువురి మైనారిటీ సోదరులను కలిసి రంజాన్ శుభాకాంక్షలు తెలపడం జరిగింది అని వారు అన్నారు

## సంతృప్తిపరిచేలా రాష్ట్ర బడ్జెట్

### - సాయిపేట శ్రీనివాస్



**మేడ్చల్, మార్చి 21 (ప్రజాజ్యోతి)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శాసనసభలో ప్రవేశపెట్టిన ఆర్థిక బిల్లు ప్రతి ఒక్కరిని సంతృప్తిపరిచేలా ఉందని గుండ్లపోచంపల్లి 299 డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాయిపేట శ్రీనివాస్ హర్షం వ్యక్తం చేశారు. శనివారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. రైతులకు, మహిళలకు, పేద మధ్య తరగతి వారికి ఈ బడ్జెట్ చాలా అనుకూలంగా ఉందని ప్రకటనలో పేర్కొన్నారు. అలాగే ఆరోగ్యశ్రీ పథకం లాంటి గొప్ప పథకాన్ని తీసుకువచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. పేదలను దృష్టిలో పెట్టుకొని ఇందిరమ్మ బీమా కింద ఐదు లక్షల రూపాయల పథకం తీసుకొచ్చినందుకు పేద ప్రజలను సంతోషపడుతున్నారని హర్షం వ్యక్తం చేశారు.

## సోదరభావాన్ని, శాంతి సామరస్యాలను పెంపొందించే పవిత్ర పర్వదినం రంజాన్

### - శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు



**కూకట్ పల్లి, మార్చి 21 (ప్రజా జ్యోతి) :** పవిత్ర మాసం రంజాన్ అని సోదర భావాన్ని శాంతి సామరస్యాలను పెంపొందింప చేస్తుందని శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు అన్నారు. పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం మత పెద్దల ఆహ్వానం మేరకు షంషీగూడ లోని ఈద్గా మైదానం లో జరిగిన నమాజ్ ప్రార్థనలలో (ఈద్ నమాజ్) పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఈద్గా ప్రెసిడెంట్ సమ్మాద్, సెక్రటెరి షోకత్ అలీ మున్నా, కాజ మియా, షేక్ కాజా, ఎండీ గౌస్, షఫీ, ఇస్మాయిల్, మైనారిటీ మత పెద్దలు, ముస్లిమ్ సోదరులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రానున్న శ్రీరామనవమి వేడుకలలో భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చర్యలు చేపట్టాలి

### - టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్



**కూకట్ పల్లి, మార్చి 21 (ప్రజా జ్యోతి) :** ఈనెల 27 శ్రీరామ నవమి సందర్భంగా కూకట్ పల్లి రామాలయశీతో పాటు మిగిలిన ఆలయాల్లోనూ భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలని టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ అధికారులకు సూచించారు. కూకట్ పల్లి గ్రామంలోని శ్రీ సీత రామచంద్రస్వామి దేవాలయం లో స్వామి వారిని టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ దర్శనం చేసుకుని, వేద పండితుల ఆశీర్వాదం తీసుకున్నారు. శ్రీ రామ నవమి రోజు జరగనున్న రాములవారి కళ్యాణం సందర్భంగా చేయాల్సిన ఏర్పాట్లపై రమేష్ శనివారం కూకట్ పల్లి రామాలయంలో వాటర్ వర్క్స్, విద్యుత్, పోలీస్, జిహెచ్ఎంసి అధికారులతోపాటు రామాలయం కార్యనిర్వాహక కమిటీ సభ్యులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ శ్రీ రాముల వారి కళ్యాణం సందర్భంగా ఆలయాల్లో భక్తులు రద్దీని, వేసవిని దృష్టిలో ఉంచుకొని త్రాగునీరుతోపాటు అన్ని ఏర్పాట్లు జాగ్రత్తగా చేయాలని సూచించారు. ఎలాంటి ప్రమాదాలకు ఆస్కారం లేకుండా చూడాలని పోలీసు వారికి అటు అగ్నిమాపక శాఖ అధికారులతోనూ రమేష్ మాట్లాడారు. భోజనాల సమయంలో రద్దీ, తొక్కిసలాట లేకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టుముక్కల వెంకటేశ్వర రావు, గుడెపు నాగరాజు, లక్ష్మయ్య, కూకట్ పల్లి డివిజన్ అధ్యక్షుడు మేకల రమేష్, డివిజన్ మహిళా అధ్యక్షురాలు కృష్ణవేణి, ఎం. శ్రీనివాసరావు, జి. నాగేశ్వర రావు, మేకల సుదర్శన్, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# రంజాన్ ను ముస్లిం సోదర సోదరీమణులందరు ఆనందంగా జరుపుకోవాలి


### - రంజాన్ ప్రార్థనలలో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్



**కూకట్ పల్లి, మార్చి 21 (ప్రజా జ్యోతి) :** పవిత్ర రంజాన్ పండుగ పర్వదిన శుభసందర్భంగా ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ చౌరస్తా ఖాజా నగర్ లోని ఈద్గాలో ముస్లిం సోదరులు నిర్వహించిన ప్రత్యేక ప్రార్థన కార్యక్రమానికి డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ విచ్చేసి ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ ఎల్లమ్మబండ ఈద్గా వేలమంది ముస్లిం సోదరులు ఒకేచోట ప్రార్థనలు చేసుకోవడానికి ఎంతో అనుకూలంగా ఉందని, ఈద్గా అభివృద్ధికి మీ అందరితో పాటు ముందుండి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రంజాన్ మాసం చాలా పవిత్రమైనది అని, రంజాన్ మాసం సందర్భంగా నిష్ఠతో పాటించే ఉపవాస దీక్షలు, దట్టైవ ప్రార్థనలతో సామరస్యం, శాంతి సౌభ్రాతృత్వం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. సహనాన్ని, దానదయా గుణాన్ని, సోదరభావాన్ని, శాంతి సామరస్యాలను పెంపొందించే పవిత్ర పర్వదినం రంజాన్ ను ముస్లిం సోదర సోదరీమణులందరు ఆనందంగా జరుపుకోవాలని కోరుకుంటూ అందరికి రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులతో పాటు పట్వారి శశిధర్, గోపాల్, నీరుడి రాజు, గుడ్ల శ్రీనివాస్, లింగం, సుధాకర్, మోజెస్, బుల్లెట్ రవి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పాపిరెడ్డి నగర్ కాంటెస్టెడ్ అధ్యక్షుడు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి జన్మదిన వేడుకలు

### - శుభాకాంక్షలు తెలిపిన నాయకులు, కాలనీవాసులు, మిత్రులు







**కూకట్ పల్లి, మార్చి 21 (ప్రజా జ్యోతి) :** వెంకటేశ్వర నగర్ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, పాపిరెడ్డి నగర్ కాంటెస్టడ్ అధ్యక్షుడు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి జన్మదిన వేడుకలు పాపిరెడ్డి నగర్ లో గల రెడ్డి సంక్షేమ సంఘం లో అంగరంగ వైభవంగా జరిగింది. చిట్టి రెడ్డి శ్రీధర్ రెడ్డి జన్మదినం సందర్భంగా పాపిరెడ్డి నగర్ నుండి, ఇతర కాలనీవాసులు, మిత్రులు, శ్రేయోభిలాషులు, అభిమానులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని కేక్ కట్ చేయించి శాలువాతో సన్మానించి శ్రీధర్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి 121 డివిజన్ మాజీ కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ ముఖ్యఅతిథిగా విచ్చేసి శ్రీధర్ రెడ్డిచే కేక్ కట్ చేయించి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి, కూకట్ పల్లి నియోజక వర్గ డివిజన్ సీనియర్ నాయకులు, ఇతర కార్మిక సంఘాల సీనియర్ నాయకులు, మీడియా మిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# సీఎం రేవంత్ రెడ్డికి..భట్రాజులంటే చులకనేందుకు

**- ముఖ్యమంత్రి భట్రాజు సంఘంపై చేసిన వాక్యాలను వెనక్కితీసుకోవాలి**
**- భట్రాజు కులస్తుల ఆగ్రహ జ్వాలలు**
**- పండిత విద్వాంసులపై మీ ప్రతాపం ఎందుకు..?**
**- రాజకీయాల్లో చరిత్ర మార్చేది బీసీలే**
**- బీసీ అట్రాసిటీ చట్టం అమలులోకి రావాలి**
**- భట్రాజు సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి బొల్లెపల్లి సీతారామరాజు**



**కూకట్ పల్లి, మార్చి 21 (ప్రజా జ్యోతి) :** పండిత విద్వాంసులుగా నాటి రాజుల కాలం నుండి ఎంతో ప్రత్యేక స్థానంలో ఉంటూ చరిత్ర ఉన్న భట్రాజు కులస్తులు పవిత్రమైన పండితులుగా, ఉపాధ్యాయ వృత్తిలో ఉంటూ నాటి నుండి నేటి వరకు ఎంతోమంది నిరక్షరాసులకు విద్యాబుద్ధులు నేర్పి సన్మార్గంలో నడిపించిన తమ కులస్తులను కించపరిచే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా ఈనెల 19 న బిఆర్ఎస్ పాలన ను ఎండగట్టే క్రమంలో తమ కులస్తులను అవహేళన చేస్తూ కించపరిచే విధంగా మాట్లాడడం అహంకారపూరితమైన పాలనకు నిదర్శనమని, దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలంగాణ రాష్ట్ర భట్రాజ సంఘం అధికార ప్రతినిధి బొల్లెపల్లి సీతారామరాజు, సంఘ పెద్దలు, కులస్తులు అభివర్ణించారు. సీఎం వ్యాఖ్యలను నిరసిస్తూ శనివారం ఒక ప్రైవేట్ ఛానల్ కు ఇచ్చిన ఇంటర్వ్యూలో కుల పెద్దలతో కలిసి ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న 70 వేల మంది పైచిలుకు తమ భట్రాజు కులస్తుల మనోభావాలు దెబ్బతీసే విధంగా సీఎం. మాట్లాడడం హాస్యాస్పదమన్నారు. తమ కులస్తులంటే అంత చిన్నచూపు ఎందుకని, మీ ఫలాలు ఏమైనా గుంజుకున్నామా అని సూటిగా ప్రశ్నించారు. బీసీ లపై కక్ష్యపూరితంగా వ్యవహరిస్తూ ఎందుకు చిన్నచూపు చూస్తున్నారని కాంగ్రెస్ పాలకుల తీరును ఎండగట్టారు. లైకులు కొడితే పది రూపాయలు, కామెంట్లు పెడితే వంద రూపాయలు, ప్రచారానికి వెళ్తే వెయ్యి అని.. ఆహారాజా... ఓహోరాజా.. అంటుంటారని అంటూ తమ వ్యక్తిత్వాలను కించపరిచే విధంగా సీఎం. మాట్లాడడం ఎంతవరకు సమంజసమని వ్యాఖ్యానించారు. రెడ్డి ల కులస్తులను గూర్చి బీసీ బిడ్డలమైన మేము ఎక్కడ తక్కువ చేసి మాట్లాడిన దాఖలాలు లేవని గుర్తు చేశారు. మీకు ఓట్లు వేసి గెలిపిస్తే మా భట్రాజు కులస్తులను ఇంత అవమానపరుస్తారా..ఇది సబబు కాదని, యాస, భాషా రెండు మార్చుకొని సీఎం పద్ధతి ప్రకారంగా మాట్లాడాలని పునరుద్ఘాటించారు. సీఎం. అనుచిత వ్యాఖ్యలను శాసనమండలిలో భట్రాజు కులస్తుల ఆత్మ గౌరవాన్ని పెంచే విధంగా మాట్లాడాలని తెలంగాణ రాష్ట్ర రాజ్యాధికార పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కు వారు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలోని బీసీల అభ్యున్నతికి కృషి చేస్తూ అండగా నిలబడతానని మల్లన్న హామీ ఇచ్చారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి తరహాలో బీసీ అట్రాసిటీ కూడా అమలయ్యే విధంగా చట్టం రూపొందించాలన్నారు. సీఎం మాటలను వెనక్కు తీసుకొని వెంటనే క్షమాపణలు చెప్పాలని కులస్తులు ముక్తకంఠంతో డిమాండ్ చేశారు. కలిసిన వారిలో హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు అంబటి బాపిరాజు, ప్రధాన కార్యదర్శి మూర్తి రాజు, యువ నాయకులు గాదెరాజు విజయ్, మేడ్చల్ జిల్లా కార్య నిర్వాహక కార్యదర్శి రాజు, శ్రీరామ్, కూరపాటి తదితరులు పాల్గొన్నారు.

# లింగం గౌడ్ ఆశయాలే మా దిక్సూచి

**- సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రభులింగం, లేబర్ సెల్ ప్రధాన కార్యదర్శి శివశంకర్ గౌడ్**
**- ఎర్రజెండా పోరాట యోధుడికి ఘన నివాళి**



**చేవెళ్ల, మార్చి 21 (ప్రజా జ్యోతి):** బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం జీవితాంతం పోరాడిన అమరజీవి లింగం గౌడ్ ఆశయాల సాధనకు కట్టుబడి పనిచేయాలని నేతలు పిలుపునిచ్చారు. సిపిఐ మాజీ నాయకుడు బానోరి లింగం గౌడ్ 25వ వర్ధంతి సందర్భంగా చేవెళ్ల నియోజకవర్గం మొయినాబాద్ మండలంలోని తోలుకట్ట స్థూపం వద్ద ఘనంగా నివాళులర్పించారు. సిపిఐ మండల కార్యదర్శి కే. శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం. ప్రభులింగం, చేవెళ్ల కాంగ్రెస్ లేబర్ సెల్ జనరల్ సెక్రటరీ శివశంకర్ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా లింగం గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ... లింగం గౌడ్ బడుగు, బలహీన వర్గాల కోసం నిరంతరం పోరాడిన అమరజీవి అని కొనియాడారు. ఆయన ఆశయాలు నేటికీ మార్గదర్శకమని, 25 సంవత్సరాలు గడిచినా ఆయన పోరాట స్ఫూర్తి ప్రజల్లో సజీవంగా ఉందని పేర్కొన్నారు. తోలుకట్ట చౌరస్తా అభివృద్ధిలో ఆయన చేసిన కృషి మరువలేనిదని గుర్తుచేశారు. ఎక్కడ అన్యాయం జరిగినా ఎర్రజెండా కింద పోరాడాలని, ఆయన ఆశయాలను యువత ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. సిపిఐ సీనియర్ నాయకుడు చేవెళ్ల ఎం. సుధాకర్ గౌడ్, మండల కార్యదర్శి సత్తిరెడ్డి మాట్లాడుతూ... పేదల పక్షాన నిలిచి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయడం ప్రతి నాయకుడి బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో లింగం గౌడ్ సతీమణి అనసూయ, కుమారులు రాజు, ఇంద్రసేనతో పాటు వెంకటయ్య, మల్లేష్, శ్రీనివాస్, బుచ్చయ్య, శ్రీశైలం గౌడ్, సాకలి కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు. అలాగే స్థానిక నాయకులు శంకరయ్య, దాసరి శ్రీనివాస్, బోడ వెంకటయ్య, టీఆర్ఎస్ నాయకుడు బిక్షపతి, కావలి సురేష్, ఎండి జలీల్ తదితరులు హాజరయ్యారు.

# ప్రతి ఇంటిలో శాంతి, సంతోషం నిండాలి

**- చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య**
**- ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే**

**చేవెళ్ల మార్చి 21(ప్రజా జ్యోతి):** పవిత్ర రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య ముస్లిం సోదర సోదరీమణులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చేవెళ్ల, శంకర్పల్లి మున్సిపాలిటీల ఈద్గా వద్ద నిర్వహించిన రంజాన్ వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రంజాన్ మాసం శాంతి, సహనం, త్యాగం, సేవాభావానికి ప్రతీక అని పేర్కొన్నారు. ఉపవాస దీక్షలు, ప్రార్థనలు మనసును పవిత్రం చేసుకోవడానికి, సత్యనిష్ఠతో జీవించడానికి మార్గం చూపుతాయని అన్నారు. పేదలకు జకాత్ రూపంలో సహాయం చేయడం ద్వారా సమాజంలో సమానత్వం పెరుగుతుందని, ఇది మానవత్వం, పరస్పర గౌరవం, ప్రేమాభిమానాల విలువలను బలపరుస్తుందని వివరించారు. మత సామరస్యం మరింత బలపడాలని, ప్రజలు సుఖశాంతులతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ రంజాన్ పర్వదినం ప్రతి కుటుంబంలో ఆనందం, ఆరోగ్యం, ఐశ్వర్యం నింపాలని, ప్రతి ప్రార్థనకు అల్లాహ్ ఆశీస్సులు లభించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, కౌన్సిలర్లు మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## మత సామరస్యానికి ప్రతీక రంజాన్..!

**- ఉప సర్పంచ్ సిరాజ్**



**నందిగామ, మార్చ్ 21(ప్రజాజ్యోతి):** రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని కొత్తూర్ మండలంలోని జహంగీర్ పీర్ దర్గాలో పవిత్ర రంజాన్ పర్వదినం సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులకు రంజన్ శుభాకాంక్షలు తెలిపారు. ఇస్లాం మతంలో అత్యంత పవిత్రమైన రంజాన్ నెలలో ఉపవాస దీక్షలు ప్రార్థనలు మనసును పవిత్రం చేసుకోవడానికి మంచి మార్గంలో నడవడానికి పరస్పర ప్రేమాభిమానాలను పెంపొందించుకోడానికి ఒక మంచి అవకాశం పేదలకు దానం చేయడం ద్వారా సమాజంలో సమానత్వం పెరుగుతుంది. ఈ రంజాన్ మీ జీవితంలో ఆనందం శాంతి ఆరోగ్యం ఐశ్వర్యం నింపాలని ఆకాంక్షిస్తున్నారు. మీరు చేసిన ప్రతి ప్రార్థనకు అల్లా ఆశీస్సులు ఉండాలని ప్రార్థన.

## హైటెక్ సిటీ యశోద హాస్పిటల్ లో ఆర్ఎస్ఐ తాళ్లపల్లి రాజ సాంబయ్య మృతి



**శేరిలింగంపల్లి, మార్చ్ 21 (ప్రజాజ్యోతి):** సిద్దిపేట కమిషనరేట్ లో ఆర్ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న తాళ్లపల్లి రాజ సాంబయ్య వయస్సు 60 సం తేది 07. 03. 2026 నాడు హిప్ మీద గడ్డలు సంబంధించిన చికిత్స కొరకై హైటెక్ సిటీ లోని యశోద హాస్పిటల్ లో అడ్మిట్ అయినారు, చికిత్సలో భాగంగా తేదీ 10. 03. 2026 నాడు యశోద హాస్పిటల్ డాక్టర్లు తాళ్లపల్లి రాజ సాంబయ్య కి మెదడు సర్జరీ చేసినారు అదే రోజు మరల అతనికి ఇబ్బంది కాగా డాక్టర్లు మెదడుకు సంబంధించిన మరొక సర్జరీ చేసినారు. అయితే నిన్న అనగా తేదీ 20. 03. 2026 నాడు తాళ్లపల్లి రాజ సాంబయ్య చికిత్స పొందుతూ మరణించినట్లు యశోద హాస్పిటల్ డాక్టర్లు ధ్రువీకరించినారు. ఇట్టి విషయమై మృతుని భార్య తాళ్లపల్లి తిరుపతమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈ రోజు మాదాపూర్ పోలీసు వారు 194 బిఎన్ఎస్ఎస్ సెక్షన్ ప్రకారం కేసు నమోదు చేసి మృతదేహాన్ని ఉస్మానియా హాస్పిటల్ మార్చురీకి తరలించి పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని మృతుని కుటుంబ సభ్యులకు అప్పగించి తదుపరి విచారణ కొనసాగుతున్నట్లు తెలిపారు.


## రంజాన్ మాసం ఎంతో పవిత్రమైంది...ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన బండి రమేష్



**కూకట్ పల్లి, మార్చి 21(ప్రజా జ్యోతి) :** రంజాన్ ముగింపు సందర్భంగా ఈద్–ఉల్–ఫితర్ ఉత్సవాన్ని ముస్లిం సోదరులు ఘనంగా నిర్వహించారు. ముసాపేట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చున్ను పాషా ఆధ్వర్యంలో రంజాన్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముస్లిం సోదరులందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. వారితో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మోసిన్, జాకీర్, తూము వేణు, తూము సంతోష్, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, సప్పిడి భాస్కర్, పెంటయ్య, తూము వినయ్, కర్రెమ్మ, నారాయణ, సచిన్ తదితరులు పాల్గొన్నారు.

## చందానగర్ ఈద్గా వద్ద రంజాన్ ప్రార్థనల్లో మిరియాల ప్రీతం

### - రాష్ట్ర ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన మిర్యాల ప్రీతం



**శేరిలింగంపల్లి, మార్చ్ 21 (ప్రజాజ్యోతి):** చందానగర్‌లోని ఈద్గా వద్ద నిర్వహించిన పవిత్ర రంజాన్ ప్రార్థనల్లో మిరియాల ప్రీతం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ముస్లిం సోదరులతో కలిసి ప్రార్థనలు చేసి, వారికి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మిరియాల ప్రీతం మాట్లాడుతూ... రంజాన్ మాసం శాంతి, సహనం, సేవా భావానికి ప్రతీక అని పేర్కొన్నారు. ఈ పవిత్ర నెలలో ప్రతి ఒక్కరు ప్రేమ, సౌభ్రాతృత్వంతో ముందుకు సాగాలని, అల్లాహ్ అందరి ప్రార్థనలు స్వీకరించి వారి కోరికలను నెరవేర్చాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు మిరియాల రాఘవరావు,రఘునాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే చందానగర్ డివిజన్‌కు చెందిన ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## రంజాన్ సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులకు సన్మానం



**చేవెళ్ల మార్చి 21(ప్రజా జ్యోతి):** రంజాన్ పండుగ సందర్భంగా కౌకుంట్ల గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులను ఘనంగా సన్మానించారు. మాజీ ఉపసర్పంచ్ అబ్దుల్ ఇనాయత్ ఆధ్వర్యంలో ఏడవ వార్డు సభ్యుడు మహ్మద్ గౌస్ పాషా కార్మికులను సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో పారిశుద్ధ్య కార్మికుల సేవలు అమూల్యమని కొనియాడారు. వారు ఆరోగ్యంగా ఉండాలని, తమ సేవలను ఇలాగే కొనసాగించాలని ఆకాంక్షించారు. రంజాన్ పర్వదినం సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, సమాజానికి వారు అందిస్తున్న సేవలకు కృతజ్ఞతలు తెలిపారు.

## గాజులరామారంలోని మైనారిటీ సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన బి.ఆర్.ఎస్ పార్టీ ఫాక్స్ డైరెక్టర్: పురుష శ్రీనివాస్ యాదవ్



**కుత్బుల్లాపూర్ మార్చ్ 21(ప్రజా జ్యోతి )** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం లోని పలు కాలనీలలో ముస్లిం మైనారిటీ సోదరుల ఆహ్వానం మేరకు పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ ఫాక్స్ డైరెక్టర్ పురుష శ్రీనివాస్ యాదవ్ పండుగ ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పవిత్ర ఈద్ పర్వదినం ప్రతి ఒక్కరి జీవితాల్లో శాంతి, సౌభాగ్యం, ఐశ్వర్యం నింపాలని ఆకాంక్షించారు. సమాజంలో ఐక్యత, సహోదరభావం మరింత బలపడాలని కోరుకున్నారు. వీరితోపాటు సీనియర్ నాయకులు కస్తూరి బాల్రాజ్, శివ నాయక్, ప్రసాద్, సమయ్య యాదవ్, గోపాల్, మల్లేష్, మల్లేష్ యాదవ్, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## ఐమాస్ట్ ఎల్ఈడి లైట్లు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేకు వినతి

### - వెంకట సాయి నగర్ అధ్యక్షులు

### - ఏ విజయేందర్ రెడ్డి

**ఉప్పల్ మార్చ్ 21 ప్రజా జ్యోతి** రామంతాపూర్ బాగాయత్ వెంకట సాయి నగర్ కాలనీ లో నూతనంగా నిర్మించిన బ్రిడ్జ్ (బాక్స్ కల్వర్ట్) వద్ద రాత్రి వేళల్లో పూర్తి చీకటి నెలకొనడం వల్ల మహిళలు, పిల్లలు, వృద్ధులకు తీవ్ర భద్రతా సమస్యలు ఏర్పడుతున్నాయని వెంకట సాయి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఏ. విజయేందర్ రెడ్డి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి కి వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా టిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎంపీ జాంగిర్ తో కలిసి కాలనీ సభ్యులు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి కి సమస్యను వివరించారు, రాత్రి సమయాల్లో ఆ ప్రాంతంలో అనుమానాస్పద వ్యక్తులు చేరుకొని మద్యం సేవించడం, గంజాయి వంటి అక్రమ కార్యకలాపాలు నిర్వహించడం జరుగుతోందని, దీని వల్ల కాలనీ ప్రజల్లో భయాందోళనలు పెరిగాయని చెప్పారు మహిళల భద్రతను దృష్టిలో ఉంచుకొని వెంటనే ఆ బ్రిడ్జ్ వద్ద హైమాస్ట్ ఎల్ఈడి లైట్లు పోల్స్‌ను మంజూరు చేయాలని స్థానిక ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి నీ కమిటీ సభ్యులతో కలిసి కాలనీ అధ్యక్షులు విజయేందర్ రెడ్డి కోరారు. ఈ చర్యలు తీసుకుంటే రాత్రి వేళల్లో వెలుతురు మెరుగుపడి అక్రమ కార్యకలాపాలకు అడ్డుకట్ట పడటంతో పాటు ప్రజల భద్రత కూడా పెరుగుతుందని అధ్యక్షులు విజయేందర్ రెడ్డి



ఎమ్మెల్యేకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ త్వరలో ఈ సమస్యను పరిష్కరించి వెంటనే ఐమాక్స్ లైట్ పోల్సు లైట్ పోల్స్ ను మంజూరు చేయిస్తానని మంజూరు కాలనీవాసులకు హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ వెంకట్రెడ్డి నగర్ డివిజన్ సీనియర్ నాయకులు ఎండీ జాంగిర్ వెంకట సాయి నగర్ కాలనీ టీం సభ్యులు ఆర్ గోవింద్, సిహెచ్ శ్రీనివాస్ గౌడ్ ,రామకృష్ణ,శివ, నరసింహ , చలపతిరావు, అశోక్, నరసింహ ,విద్యాసాగర్, రమేష్ శెట్టి తదితర కాలనీ వాసులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమ పథకాలు లేక నష్టపోతున్నాం!

### ఎమ్మెల్యేని కలిసిన ఫార్మా బాధిత రైతులు

### రైతులకు అండగా ఉంటాం: ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి

**యాచారం, మార్చి 21 (ప్రజాజ్యోతి):** తమ భూములకు రైతు సంక్షేమ పథకాలు వర్తించక ఇంకెన్నాళ్లు నష్టపోవాలని ఫార్మాసిటీ బాధిత రైతులు ఎమ్మెల్యేకు విన్నవించారు. శనివారం ఫార్మసిటీ బాధిత నాలుగు గ్రామాల రైతులు ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డిని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి తమ గోడును విన్నవించారు. దాదాపు 2,200 ఎకరాల్లో 800 మంది రైతులు ఉన్నారని నిషేధిత జాబితాలో ఉన్న రైతుల భూముల్ని ఆన్లైన్లో నమోదు చేయాలని కోరారు. తమ భూముల్ని నిషేధిత జాబితాలో ఉంచడంతో రైతు సంక్షేమ పథకాలు వర్తించక తీవ్రంగా నష్టపోతున్నామని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఇచ్చిన అన్ని హామీలను రైతులంతా విశ్వసిస్తూనే ఉన్నారని ఇంకెన్నాళ్లు హామీలను విశ్వసించాలని రైతులు ప్రశ్నించారు. రైతుకు జీవనోపాధి భూమేనని ఆ భూమిని నమ్ముకొని ఉన్న రైతులకు నష్టం జరగకుండా చూడాలని కోరారు. భూముల్ని ఆన్లైన్లో నమోదు చేయాలని ఇంతకుముందు తమను ఆశ్రయించామని మునిసిపల్ ఎన్నికల అనంతరం కలెక్టర్, ఆర్డీవోతో చర్చించి సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ఈ మేరకు స్పందించిన ఎమ్మెల్యే రైతులెవ్వరు ఆందోళన చెందవద్దని రైతులకు ఎప్పుడూ తాను అండగా ఉంటానని చెప్పారు. ఈ నెల 31న అసెంబ్లీ సమావేశాల అనంతరం తప్పకుండా కలెక్టర్, ఆర్డీవో, తహసిల్దార్, రైతుల సమక్షంలో సమావేశం



నిర్వహించి రైతుల సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. పర్యావరణ వేత్త కవుల సరస్వతి, పలువురు రైతులు ఎమ్మెల్యేను కలిసిన వారిలో ఉన్నారు.

## ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గిద్దాం పర్యావరణాన్ని కాపాడుకుందాం




### -ప్లాస్టిక్ బ్యాగులు వద్దు-క్లాత్ జూటు, బ్యాగులు ముద్దు

**కుత్బుల్లాపూర్ మార్చ్ 21(ప్రజా జ్యోతి )** నిజాంపేట సర్కిల్ లోని బండారి లేఅవుట్ శ్రీరాములకుంట పార్కులో లుక్స్ గ్లోబల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సి ఎస్ ఆర్ కార్యక్రమంలో భాగంగా ఒరాకిల్ వాలంటీర్స్ తో ప్లాస్టిక్ బ్యాగ్స్ ల వాడకం పైన అవగాహనతో పాటుగా శ్రీరాములకుంట పార్కులో ప్లాస్టిక్ వ్యర్థాలను స్వీకరించడం జరిగింది ఈ సందర్భంగా లుక్స్ గ్లోబల్ ఫౌండేషన్ ఫౌండర్ చైర్మన్ బిక్షపతి యాదవ్ మాట్లాడుతూ మన రోజువారి జీవితంలో ప్లాస్టిక్ వాడకం విపరీతంగా పెరిగిపోయిందని పార్కుకు వచ్చే ప్రజలు పార్క్‌లో వాకింగ్ చేసే వాకర్స్ ఏమైనా తినుబండారాలు ప్లాస్టిక్ కవర్స్ గాని ప్లాస్టిక్ వాటర్ బాటిల్స్ గాని పార్కులోకి తీసుకొని వచ్చినప్పుడు సంబంధిత ఏరియాలో ఉన్న డస్ట్ బిన్ లో వేయడమే కాకుండా మన పిల్లలకు కూడా అది అలవాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అలాగే ఆదివారం వచ్చిందంటే చికెన్ మరియు మటన్ షాపులకు వెళ్తున్నప్పుడు ప్లాస్టిక్ కవర్ల పైన ఆధారపడకుండా మన ఇంటి వద్ద నుండే టిఫిన్ బాక్స్ మన వెంట తీసుకెళ్లినప్పుడు ఎంతో కొంత ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించిన వారం అవుతామని అలాగే వారాంతపు సంతలలో కానీ సూపర్ మార్కెట్ గాని కిరాణా షాప్ లోకి గాని వెళుతున్నప్పుడు ప్లాస్టిక్ బ్యాగులకు బదులుగా జ్యూట్, క్లాత్ సంచులను వాడాలని ప్రజలకు సూచించారు ఇలాంటి చిన్నచిన్న మార్పుల వలన ప్లాస్టిక్ మహమ్మారిని పూర్తిగా నిర్మూలించవచ్చని అలాగే పకృతిలో పేరుకుపోతున్న ప్లాస్టిక్ వ్యర్థాలను అరికట్టవచ్చని ప్లాస్టిక్ తో పాటుగా చెత్తను ఎక్కడికక్కడ పారవేయడం ద్వారా దోమల సమస్య విపరీతంగా పెరిగిపోతుందని ఆ దోమల సమస్య ఎలా ఉందో ప్రస్తుతం మనం అందరం ఎదుర్కొంటున్నామని కేవలం ఈ పార్కులో ఒక గంట సమయంలోనే దాదాపు 6 బ్యాగుల ప్లాస్టిక్ అవశేషాలు స్వీకరించామంటే ప్లాస్టిక్ వాడకం ఏ విధంగా ఉందో మనం ప్రజలందరూ అర్థం చేసుకోవాలని ఇలాంటి ప్లాస్టిక్ అవగాహన కార్యక్రమం ద్వారా ప్రజలలో ఎంతో కొంత మార్పు వస్తుందని ఉద్దేశంతో ఈ విధమైన కార్యక్రమం చేపట్టడం జరిగిందని ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్న ఒరాకిల్ వాలంటీర్స్ బృందానికి అలాగే పాల్గొన్న కాలనీవాసులకి ఈ కార్యక్రమానికి ప్రత్యక్షంగా పరోక్షంగా మద్దతు తెలియజేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా లుక్స్ గ్లోబల్ ఫౌండేషన్ ద్వారా కృతజ్ఞతలు తెలియజేయడమే కాకుండా రాబోయే రోజులలో ఇలాంటి సేవా కార్యక్రమాలు మరిన్ని చేపడతామని తెలియజేశారు

# ముస్లిం సోదరులతో కలిసి రంజాన్ వేడుకల్లో ఉప్పల్ మాజీ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి

**ఉప్పల్ మార్చ్ 21 ప్రజా జ్యోతి** ఉప్పల్ దూదేకుల సంఘం కమ్యూనిటీ హాల్ లో ముస్లిం మైనార్టీ సోదరుల ఆహ్వానం మేరకు రంజాన్ వేడుకల్లో పాల్గొన్న రజిత పరమేశ్వర్ రెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పవిత్రమైన రంజాన్ సందర్భంగా ఈద్ జరుపుకుంటున్న ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు. ఈద్ అనేది మనల్ని సమాజానికి దగ్గర చేసుకునే కరుణ, ఉదారత, ఐక్యత వంటి విలువలను ఆలోచించే ఈ పండుగ ప్రతి ఇంటిలో శాంతి, సౌభాగ్యం, సమృద్ధిని, ఐశ్వర్యం తీసుకురావాలని, అన్ని సమాజాల మధ్య సోదరభావాన్ని మరింత బలపరచాలని కోరుకుంటున్నాను అందరికీ ఆనందం, ఆరోగ్యం, నిరంతర అభివృద్ధి కలగాలని ఆశిస్తున్నట్లు తెలిపారు.. అదేవిధంగా ముస్లిం సోదర సోదరీమణులందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారుఈ కార్యక్రమంలో నాగూర్ భాష అల్లా భాష పీరంబి మల్లికార్జున్, చిన్న మస్తాన్ నబీ సాబ్ రాజమయి వి శ్రీను డి హుస్సేన్, ఎన్ మౌలానా అన్వర్ భాష, అఫ్జల్ పాషా, ఖాదర్ పాషా, తుమ్మల దేవి రెడ్డి, సల్ల ప్రభాకర్ రెడ్డి, బెన్ని భీమ్సేన్, మోహన్ నాయక్, తుమ్మల రాజేందర్ రెడ్డి, గర్దాస్ వెంకటేష్, కెమిడీ శ్రీనివాస్, బడుగుల ఉపేందర్ యాదవ్ , జంగారెడ్డి, అయోధ్య, ప్రశాంత్ రెడ్డి,



పీరంబి, సిద్ధమ్మ, పూలమ్మ, మౌలాబి, కాసింబి, రాజ్యలక్ష్మి, పర్వీన్, బిబి,తదితరులు ముస్లిం మైనార్టీ సోదరులు పాల్గొన్నారు

# ఈఎంఐ హాలిడే ఆఫర్ ప్రకటించిన వర్టెక్స్ విరాట్ ప్రాజెక్ట్స్

## - ఈ ఆఫర్ మొదటి 50 కస్టమర్లకు మాత్రమే



**జూబ్లీహిల్స్,మార్చి21(ప్రజాజ్యోతి) :** హైదరాబాద్‌లో నివాస ప్రాంతాలు వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో, మైక్రో మార్కెట్ గృహ కొనుగోలుదారుల దృష్టిని ఆకర్షిస్తోందని ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కనెక్టివిటీ, జీవనశైలి సౌకర్యాలు, దీర్ఘకాల విలువ వంటి అంశాలను కోరుకునే వారికి ఈ ప్రాంతం ప్రధాన ఎంపికగా మారుతోందన్నారు. ఈ నేపథ్యంలో, 2 మరియు 3 బి హెచ్ కె "ఎక్స్ట్రా ఎడ్జ్" హోమ్స్‌తో రూపొందించిన భారీ నివాస ప్రాజెక్ట్ వర్టెక్స్ విరాట్ ప్రత్యేక గుర్తింపు పొందుతోందన్నారు.

**- పరిమిత కాల ఈఎంఐ హాలిడే ఆఫర్ :**

– గృహ కొనుగోలుదారుల ఆర్థిక ప్రణాళికకు తోడ్పడేందుకు, వర్టెక్స్ విరాట్ ప్రస్తుతం ప్రత్యేక ఆఫర్‌ను ప్రకటించిందన్నారు. తొలి 50 మంది కస్టమర్లకు జనవరి 2027 వరకు ఈఎంఐ హాలిడే అందిస్తోందన్నారు. ఈ ఆఫర్ ద్వారా కొనుగోలుదారులు ఇప్పుడు ఇంటిని బుక్ చేసుకుని, నిర్మాణ దశలో తక్షణ ఈఎంఐ భారాన్ని తగ్గించుకునే అవకాశం పొందుతారు. దీని వల్ల వారు తమ ఆర్థిక ప్రణాళికను మరింత సౌకర్యంగా నిర్వహించుకోగలరని అన్నారు.

# ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలుసుకున్న కందికంటి

**అబ్దుల్లాపూర్ మెట్టు మార్చి21(ప్రజాజ్యోతి)** అబ్దుల్లాపూర్మెట్ మండలం పరిధిలోని బండ రావిరాల గ్రామపంచాయతీ సర్పంచ్ కంది కంటి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో శనివారం రోజు బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, రిటైర్డ్ ఐపీఎస్ అధికారి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ను హైదరాబాదులోని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. బండరావిరాల గ్రామపంచాయతీ ఎన్నికల్లో విద్యావంతులు యువకులు గెలుపొందడంతో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ హర్షం వ్యక్తం చేస్తూ వారిని శాలువాతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునేలా గ్రామపంచాయతీ పాలకవర్గం గ్రామ అభివృద్ధికి కృషిచేసి ఆదర్శ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని అన్నారు. తాము నివసిస్తున్న గ్రామానికి సేవ చేసుకునే అదృష్టం అందరికీ దక్కదని, ఆ అదృష్టాన్ని దక్కించుకున్న మీరు గ్రామ రూపులేఖలను మార్చి అభివృద్ధి పథంలోకి తీసుకువెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ దూస శంకర్ ముదిరాజ్, వార్డు సభ్యులు కన్నె భరత్ యాదవ్,ఏర్పుల హరికృష్ణ,కందికంటి అ–



నూష ప్రవీణ్,గుండ్ల భవాని శివ ముదిరాజ్, యువజన నాయకులు గుండ్ల సతీష్ యాదవ్ పాల్గొన్నారు.

# రంజాన్ ఈద్ వేడుకల్లో పాల్గొన్న మార్కెట్ మాజీ చైర్మన్ టి.ఎన్ శ్రీనివాస్





**బోయిన్ పల్లి, మార్చి 21.(ప్రజా జ్యోతి):** రసూల్‌పురా వార్డ్ నం. 2లో రంజాన్ ఈద్ పర్వదినాన్ని పురస్కరించుకుని మైనారిటీ నాయకులు ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు మైనారిటీ నాయకుల ఇళ్లను సందర్శించి ఈద్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకల్లో పాల్గొన్న వారు శీర్ ఖుర్మా మరియు ప్రత్యేక విందులో భాగస్వామ్యమయ్యారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ టీఎన్ శ్రీనివాస్, దేవల్లపల్లి శ్రీనివాస్, అబ్దుల్ వహాబ్ భాయ్, అజీమ్, ఫర్దీన్, ఆసిఫ్, సమీర్, ఇర్ఫాన్, ఎండీ ఘౌస్, షేక్ రిజ్వాన్, శార్మెడ్డి, నర్సింహా, దేవరాజ్, శ్రీనివాస్, ధనరాజ్, చంద్రకాంత్, అబ్దుల్ షమీమ్, గణేష్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు సామరస్యంతో కలిసి పండుగలు జరుపుకోవడం సమాజానికి ఆదర్శమని తెలిపారు.

# ఉత్తమ అర్చకునిగా ఆర్. శంకరరావుకు ఉగాది పురస్కారం





**బోయిన్ పల్లి,మార్చి 21.(ప్రజా జ్యోతి):** శ్రీ తాడుబందు వీరాంజనేయస్వామి దేవాలయంలో గత 30 ఏళ్లుగా పురోహిత సేవలు అందిస్తున్న ఆర్. శంకరరావు ఉత్తమ అర్చకునిగా ఎంపికయ్యారు. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని నగరంలోని రవీంద్రభారతిలో నిర్వహించిన వేడుకల్లో ఈ పురస్కారం అందజేశారు. రాష్ట్రంలో విశిష్ట సేవలు అందిస్తున్న దేవాలయ అర్చకులను దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, కమిషనర్ హనుమంతరావు జ్ఞాపికలు అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆర్. శంకరరావుతో పాటు వేద పండితులు అయ్యప్ప శాస్త్రి కూడా ఉగాది పురస్కారాలు అందుకున్నారు. ఈ సందర్భంగా తాడుబందు వీరాంజనేయస్వామి దేవస్థానానికి గౌరవ పురస్కారం అందించడంలో కృషి చేసిన ఆలయ ఈఓ ఎ. నరేందర్, అర్చకులు మరియు సిబ్బందిని అధికారులు ప్రశంసించారు.

# సీఎం వీడియో కాన్ఫరెన్స్‌ను జయప్రదం చేయాలి

## మండల వ్యవసాయ అధికారి రవినాథ్



**యాచారం, మార్చి 21(ప్రజాజ్యోతి):** సీఎం రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ లో అంతా పాల్గొని విజయవంతం చేయాలని మండల వ్యవసాయ అధికారి రవినాథ్ విజ్ఞప్తి చేశారు. రైతు వేదికలైన యాచారం, చౌదరిపల్లి, మేడిపల్లి రైతు వేదికలలో నేడు రైతు నేస్తం కార్యక్రమం దృశ్య శ్రవణ మాధ్యమం ద్వారా (వీడియో కాన్ఫరెన్స్) ప్రత్యక్ష ప్రసారం ఉంటుందని చెప్పారు. మ. 2:30కు నర్మెట్ట–సిద్దిపేటలో సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవం, రైతు భరోసా నిధుల విడుదల వీక్షించాల్సి ఉంటుందని చెప్పారు. ప్రత్యక్ష ప్రసారంలో రైతు నేస్తం కార్యక్రమానికి సంబంధించిన విషయాలతో పాటు, రైతులు అభివృద్ధికి దోహదపడే పలు అంశాలను సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యక్ష ప్రసారం ద్వారా వివరించనున్నట్లు చెప్పారు. రైతులు, ప్రజాప్రతినిధులు, మండల అధికారులు, ప్రత్యక్ష ప్రసార కార్యక్రమాన్ని వీక్షించి విజయవంతం చేయాలని కోరారు.

## వాసవి బంధన్ గ్లోబల్ ఫౌండేషన్ సెక్రటరీగా డాక్టర్ నారాయణస్వామి



ఎల్బీనగర్ ,( ప్రజా జ్యోతి) ప్రతినిధి శ్రీ లక్ష్మి కన్వెన్షన్ హాల్ కర్మన్ గాట్ లో మహిళా దినోత్సవంమేడ నరేష్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కమిటీ సభ్యులు డాక్టర్ నారాయణస్వామి గ్లోబల్ సెక్రటరీ, నూతనంగా ఎన్నుకోవడం జరిగింది ఈ కమిటీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించాము ఈ సందర్భంగా డాక్టర్ స్వామి మాట్లాడుతూ మానవ సేవే మాధవ సేవ అన్నారు పెద్దలు మా యొక్క సేవా కార్యక్రమాలు ప్రతినిత్యం జరుగుతూ ఉంటాయని అన్నారు నాకు ఈ అవకాశం ఇచ్చినటువంటి పెద్దలందరికీ రుణపడి ఉంటాను అని ఈ సందర్భంగా అన్నారు నా వంతు ఏ సహాయం అందజేయాలన్నా ముందుంటానని ఈ సందర్భంగా వారు తెలియజేశారు

## సొంత నిధులతో ఆలయం వద్ద నీటి సంపు నిర్మాణం



**మేడ్చల్, మార్చి 21 (ప్రజాజ్యోతి):** వార్డు అభివృద్ధికి, సమస్యల పరిష్కారానికి నిరంతరం అందుబాటులో ఉండి కృషి చేస్తానని ఎల్లంపేట్ 24వ వార్డు కౌన్సిలర్ వాట్చపల్లి అర్చన శ్రీనివాస్ తెలిపారి. వార్డు పరిధిలోని ఎల్లంపేట్లో ఉన్నటువంటి దుర్గమ్మ గుడి దగ్గర నీటి సమస్య ఉండటంతో భక్తులు ఇబ్బంది పడటానికి గమనించి, నీటి సంపును సొంత నిధులతో నిర్మించారు. ఈ సందర్భంగా పలువురు ఆలయ భక్తులు, వార్డు ప్రజలు కౌన్సిలర్ అర్చన శ్రీనివాస్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. శనివారం నిర్మాణం జరుగుతున్నటువంటి నీటి సంపును కౌన్సిలర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ అర్చన శ్రీనివాస్ మాట్లాడుతూ.. వార్డు పరిధిలో ప్రజలు ఇబ్బంది పడే సమస్యలు ఏవైనాప్పటికీ తన దృష్టికి తీసుకువస్తే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ, నిరంతరం వార్డు అభివృద్ధికి పనిచేస్తానని తెలిపారు.

## ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్



**బోయిన్‌పల్లి, మార్చి 21(ప్రజా జ్యోతి):** రంజాన్ పర్వదినం సందర్భంగా కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ శనివారం నియోజకవర్గంలోని పలు ముస్లిం కుటుంబాలను వారి నివాసాలలో కలుసుకుని హృదయపూర్వకంగా రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఇస్లాం మతంలో అత్యంత పవిత్రమైన రంజాన్ నెలలో ఉపవాస దీక్షలు, ప్రార్థనలు నిర్వహించడం ద్వారా మనసును పవిత్రం చేసుకోవడం ఎంతో గొప్ప విషయమని అన్నారు. అలాగే పేదలకు దానాలు చేసి, పరస్పర ప్రేమాభిమానాలను పంచుకునే ఈ పవిత్ర మాసం సమాజానికి ఐక్యతను, సౌభ్రాతృత్వాన్ని పెంపొందిస్తుందని పేర్కొన్నారు. ముస్లిం సోదర సోదరీమణులను వారి ఇళ్ల వద్ద కలుసుకుని రంజాన్ శుభాకాంక్షలు తెలియజేయడం తనకు ఎంతో ఆనందాన్ని కలిగించిందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు మాజీ వైస్ ప్రెసిడెంట్ జంపన ప్రతాప్, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి, నరేష్, రఫిక్, నయీమ్, గఫార్, తౌఫిక్, జిలానీ, వాహెబ్, ఆంజనేయులు, యూసఫ్ భాను, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# జీవన్ గూడ రోడ్ల మరమ్మత్తులు చేయించండి






**మొయినాబాద్: మార్చ్ 21 (ప్రజా జ్యోతి)** మొయినాబాద్ మున్సిపాలిటీలోని యెన్కెపల్లి ఆమ్లెట్ విలేజ్,జీవన్ గూడ గ్రామంలో రోడ్ల దుస్థితి కారణంగా గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామానికి సరైన రహదారి సౌకర్యం లేకపోవడంతో ప్రజలు రోజువారీ పనులు చేసుకోవడంలో అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా వర్షాకాలంలో రోడ్లు పూర్తిగా మట్టిగాడిగా మారి ప్రయాణానికి అనుకూలంగా ఉండడం లేదు. గ్రామస్థులు చెబుతున్న వివరాల ప్రకారం, చిన్నపిల్లలు పాఠశాలకు వెళ్లడానికి ఇబ్బందులు పడుతుండగా, వృద్ధులు, గర్భిణీలు ఆసుపత్రులకు వెళ్లడానికి తీవ్ర కష్టాలు ఎదుర్కొంటున్నారు. అత్యవసర సమయంలో అంబులెన్స్ కూడా గ్రామంలోకి రాకపోవడం పరిస్థితిని మరింత క్లిష్టంగా మారుస్తోంది. ఈ సమస్యపై పలుమార్లు అధికారులకు వినతిపత్రాలు అందజేసినప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అభివృద్ధి పేరుతో ప్రభుత్వాలు మారుతున్నా గ్రామానికి మాత్రం ఎలాంటి మార్పు కనిపించడం లేదని విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వెంటనే రోడ్ల మరమ్మత్తులు చేపట్టాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. కనీసం తాత్కాలికంగా అయినా రహదారిని సరిచేసి ప్రజలకు ఉపశమనం కలిగించాలని కోరుతున్నారు. గ్రామ ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.



### గ్రామస్తులను తీవ్ర ఇబ్బందులు ఎదుర్కుంటున్నారు

,జీవన్ గూడ గ్రామంలో రహదారి సమస్య తీవ్రంగా మారి గ్రామస్తులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోంది. గ్రామానికి సరైన రోడ్డు సౌకర్యం లేకపోవడంతో ప్రతిరోజూ ప్రజలు అనేక కష్టాలను ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా వర్షాలు పడిన సమయంలో రోడ్లు పూర్తిగా మురుగు మట్టిగా మారి నడవడానికి కూడా వీలు లేకుండా పోతుంది.



**వడ్డే శ్రీనివాస్**

### ప్రభుత్వాలు మారుతున్నా గ్రామ అభివృద్ధి కనిపించడం లేదు

జీవన్ గూడ గ్రామం,ఎన్నోసార్లు అధికారులకు సమస్యను తెలియజేసినా ఎటువంటి స్పందన లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు మారుతున్నా గ్రామ అభివృద్ధి మాత్రం ఎక్కడా కనిపించడం లేదని విమర్శించారు. చిన్నపిల్లలు పాఠశాలకు వెళ్లే సమయంలో మట్టిరోడ్లపై జారి పడే ప్రమాదం ఉందని, తల్లిదండ్రులు భయాందోళనలకు గురవుతున్నారని తెలిపారు.



**హరి కృష్ణ యాదవ్,**

# చింతుల్లలో ఘనంగా రంజాన్ వేడుకలు

**యాచారం, మార్చి 21 (ప్రజాజ్యోతి):** మండల చింతుల్లలో రంజాన్ పండుగను ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మసీదు వద్ద సామూహిక ప్రార్థనలు నిర్వహించిన అనంతరం మత పెద్దలు రంజాన్ సందేశాన్ని అందించారు. ప్రతి ఒక్కరూ ఐకమత్యంతో, సోదరభావంతో మెలగాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా డీవైఎఫ్ఐ నాయకులు ముస్లిం సోదరులాకు శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ పండుగ సేవాభావాన్ని, సహనాన్ని పెంపొందిస్తుందని, కలిసి జీవించడం ద్వారానే ఐక్యత మరింత బలపడుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు మస్కు రూపేందర్, శాఖ కార్యదర్శి భగత్. మాజీ సర్పంచ్ ఆకుల బిక్షపతి, అంబెడ్కర్ సంఘశీ అధ్యక్ష కార్యదర్శి , జగన్, రవి, కుమార్, శ్రీనివాస్, చంటి, అనిల్, రోహిత్, నితీష్, స్టావిన్ సుజిత్ తదితరులు పాల్గొన్నారు.



## వర్కర్ల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తా : ఎమ్మెల్యే శ్రీ గణేష్

**బోయిన్ పల్లి,మార్చి21.(ప్రజా జ్యోతి ):** కంటోన్మెంట్ నియోజకవర్గంలోని ఆశా వర్కర్లు శనివారం కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ ని ఆయన కార్యాలయంలో కలిసి తమ సమస్యలను వినతి పత్రం ద్వారా వివరించారు. ఈ సందర్భంగా వినతి పత్రాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఆశా వర్కర్ల న్యాయమైన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్తానని హామీ ఇచ్చారు. కరోనా మహమ్మారి సమయంలో ఆశా వర్కర్లు చూపిన సేవలను ఆయన కొనియాడుతూ, ప్రజలు భయాందోళనలకు గురైన సమయంలో కూడా వెనుకడుగు వేయకుండా ముందుండి సేవలు అందించారని గుర్తు చేశారు. గత బి. ఆర్. ఎస్ ప్రభుత్వంలో ఆశా వర్కర్లకు జరిగిన అన్యాయాలను కాంగ్రెస్ ప్రభుత్వం సరిచేస్తుందని తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన హామీల మేరకు ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు. అలాగే, గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క గారు, ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ దామోదర రాజనర్సింహ గార్లతో వ్యక్తిగతంగా మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు యాదమ్మ, కృష్ణవేణి, భాగ్యలక్ష్మి, మీనా మరియు సిఐటియూ నాయకులు మహేందర్, దశరథ్ తదితరులు పాల్గొన్నారు.



# అక్రమంగా మహిళ భవన నిర్మాణ పనులు

- విఠలాపూర్ సర్పంచ్ పండుగ చెన్నయ్య..
- విఠలాపూర్ గ్రామంలో కక్ష్యపూరిత రాజకీయం..
- గ్రామంలో కక్ష్యపూరిత రాజకీయాలు సరికావు...
- బాధితుడు గురుకుంట నర్సింలు..






**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) మార్చ్ 21 :** వికారాబాద్ జిల్లా చౌడపూర్ మండల కేంద్రంలోని విఠలాపూర్ గ్రామంలో కక్ష్యపూరిత రాజకీయాలు సరికాదనీ గత సర్పంచ్ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన అభ్యర్థి గురుకుంట నర్సింలు అన్నారు. గ్రామాల్లో అభివృద్ధి పనుల్లో భాగంగా విఠలాపూర్ గ్రామానికి మహిళా సమాఖ్య భవనం మంజూరు కావడం జరిగింది. అ భవనం నిర్మించడానికి గ్రామంలో ప్రభుత్వ స్థలం ఉన్నప్పటికీ మా ఇంటి స్థలాన్ని ఆక్రమించి భవన నిర్మాణం నిర్మించడం తాగదాని అన్నారు. అధికారంలో ఉన్నానని అహంకారంతో ఎన్నికల కుట్రతో సర్పంచ్ పండుగ చేన్నయ్య నన్ను నా కుటుంబ సభ్యులను తమ నోటికి వచ్చినట్టు మాట్లాడడం జరుగుతుంది. అంతే కాకుండా ఆయన, ఉపసర్పంచ్ సున్నాల యాదమ్మ, సున్నాల వెంకటేష్ మా స్థలంలో పెంచుకున్న పచ్చటి మొక్కలు తమ ఇష్టమొచ్చినట్లు తొలగించారు. ప్రభుత్వం మంజూరు చేసిన ఇంటి స్థలంలో అధికారంలో ఉన్నామనే అహంకారంతో తమ ఇష్టం వచ్చిట్టు చేస్తున్నారని అన్నారు. ఇట్టి విషయం స్థానిక పంచాయితీ కార్యదర్శికీ ఎన్నిసార్లు చెప్పిన ఆయన కూడా పట్టించుకోకుండా ఉండటం గమనర్ధం అన్నారు. మండల అధికారుల, రాజకీయ నాయకుల ఆధ్వర్యంలో విషయాన్ని చెప్పడం జరిగింది. వారు మీ ఇంటికి స్థలం వదిలి భవణ నిర్మాణం చేస్తారనీ హామీ ఇవ్వడం జరిగింది. అధికారులు చెప్పిన వినకుండా ఎదురే నాకు లేదు నన్ను ఎవ్వరు ఆపలేరు అనట్టుగా వ్యవహారిస్తు తమ ఇష్టం వచ్చినట్టు చేస్తున్న



సర్పంచ్ పండుగ చెన్నయ్య పై ప్రభుత్వం స్పందించి వారి కుటుంబానికి న్యాయం చెయ్యాలని గురుకుంట నర్సింలు ప్రభుత్వ అధికారులను కోరారు.

# టీజీఎస్ఈటి - 2025లో గ్రామీణ విద్యార్థుల ఘన విజయం

## - మ్యాథమెటికల్ సైన్సెస్‌లో ఐదుగురు అర్హత

**వికారాబాద్ ప్రతినిధి, మార్చి 21(ప్రజా జ్యోతి):** టీజీఎస్ఈటి- 2025 ఫలితాల్లో మ్యాథమెటికల్ సైన్సెస్ విభాగంలో గ్రామీణ ప్రాంతాలకు చెందిన ఐదుగురు విద్యార్థులు అర్హత సాధించి విశేష ప్రతిభ కనబర్చారు. కఠినమైన రాష్ట్ర స్థాయి పోటీలో సత్తా చాటుతూ విజయకేతనం ఎగురవేశారు. ఈ విజయంతో గ్రామీణ విద్యార్థులు పట్టుదల, క్రమశిక్షణ సరైన మార్గదర్శకత్వం ఉంటే ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని మరోసారి నిరూపితమైంది. అర్హత సాధించిన విద్యార్థుల వివరాలు ఇలా ఉన్నాయి: జె. దీపిక -- 158 మార్కులు (హరిదాస్ పల్లి గ్రామం, ధారూర్ మండలం), జె. విష్ణువర్ధన్ -- 150 మార్కులు, వి. వనిత -- 146 మార్కులు, జి. మౌనిక -- 144 మార్కులు, ఎం. ప్రవీణ్ కుమార్ -- 140 మార్కులు (నస్కల్ గ్రామం, పరిగి మండలం) ఈ ఐదుగురు విద్యార్థులు వికారాబాద్ జిల్లాకు చెందినవారు కావడం విశేషం. రాష్ట్ర స్థాయి పోటీని ధైర్యంగా ఎదుర్కొని జిల్లా గౌరవాన్ని పెంచారు. గత ఎనిమిది నెలలుగా వికారాబాద్‌లోని మ్యాథ్స్ ఎడ్యుకేషనల్ అకాడమీ(ఎం ఈ ఏ)లో రత్నాకర్ మార్గదర్శకత్వంలో శిక్షణ పొందిన ఈ విద్యార్థులు తమ కృషితో ఈ విజయాన్ని సాధించారు. ఈ సందర్భంలో, గ్రామీణ ప్రాంతాల్లోనూ ఉన్న ప్రతిభను సరైన దిశలో ప్రోత్సహిస్తే రాష్ట్ర స్థాయి పరీక్షల్లో అద్భుత ఫలితాలు సాధించవచ్చని విద్యార్థుల విజయాలు స్పష్టంగా తెలియజేస్తున్నాయి.







## ఈద్ శుభాకాంక్షలతో ముస్లింలను ఆత్మీయంగా కలిసిన డాక్టర్ మెతుకు ఆనంద్

**వికారాబాద్ ప్రతినిధి, మార్చి 21(ప్రజా జ్యోతి):** వికారాబాద్ జిల్లాలో ఈద్-ఉల్-ఫితర్ సందర్భంగా ఆనందోత్సాహ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా డాక్టర్ మెతుకు ఆనంద్ ముస్లిం సోదర, సోదరీమణులను కలుసుకుని శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ పవిత్ర నెల ముగిసిన సందర్భంగా వికారాబాద్ పట్టణంలోని ఆలంపల్లి దర్గా వద్ద జరిగిన సామూహిక ప్రార్థనల అనంతరం ఆయన ముస్లిం సోదరులను ఆత్మీయంగా ఆలింగనం చేసుకున్నారు. ఈద్ పండుగ సారాంశం సోదరభావం, ప్రేమ, ఐక్యత అని ఆయన పేర్కొన్నారు. అనంతరం వికారాబాద్ మండలం పుల్మద్ది గ్రామాన్ని సందర్శించిన ఆయన, బిఆర్ఎస్ పార్టీ మైనారిటీ విభాగం అధ్యక్షులు గయాజ్ నివాసానికి వెళ్లారు. గ్రామంలో ఇటీవల గెలిచిన బిఆర్ఎస్ పార్టీ వార్డు సభ్యులను ఈ సందర్భంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## యాలాల గ్రామంలో రంజాన్ వేడుకలు ఘనంగా నిర్వహణ



**యాలాల, మార్చి 21 ప్రజా జ్యోతి** పవిత్ర రంజాన్ సందర్భంగా యాలాల గ్రామంలో వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమాల్లో స్థానిక ముస్లిం సోదరులు భారీగా పాల్గొని సోదరభావాన్ని చాటుకున్నారు. ఈ వేడుకల్లో యాలాల మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాజేందర్ రెడ్డి గ్రామ సర్పంచ్ సిహెచ్ శివయ్య వికారాబాద్ మాజీ జిల్లా కో-ఆప్షన్ అధ్యక్షులు అక్బర్ బాబా వికారాబాద్ జిల్లా కేవీపీస్ అధ్యక్షులు మల్కయ్య ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. వార్డ్ సభ్యులు జిలాని, గడ్డం బస్వరాజ్ గౌడ్, ఉమేష్, సాయిలు, అలవేలు, గ్రామ కమిటీ అధ్యక్షులు రాపోల్ నాగయ్య ఉపాధ్యక్షులు మోహిజ్ గడ్డం రాములు గౌడ్, మైనూ గొల్ల రాములు, దూస చంద్రశేఖర్, హన్మంతు, పోస లాలు, రమేష్, బాలు, పట్టా లాలు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా నేతలు ప్రజలకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసి, సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం కొనసాగాలని ఆకాంక్షించారు. గ్రామంలో ఐక్యత, పరస్పర గౌరవం పెంపొందించేలా ఈ వేడుకలు నిర్వహించబడినట్లు వారు పేర్కొన్నారు.

## బడ్జెట్‌లో దళితులకు భారీ కోత: కేవిపిఎస్ ఆగ్రహం

**యాలాల్ మార్చి 21 ప్రజా జ్యోతి**



2026-27 ఆర్థిక సంవత్సరానికి రాష్ట్ర అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో దళితులకు భారీగా కోతలు విధించారని కేవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య విమర్శించారు. గతంలో రూ. 40 వేల కోట్లుగా ప్రకటించిన నిధులను ఈసారి రూ. 11,784 కోట్లకు తగ్గించారని ఆయన ఆరోపించారు. చేవెళ్ల ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్‌పై బడ్జెట్‌లో ఎలాంటి ప్రస్తావన లేకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని చూపిస్తోందన్నారు. గత బడ్జెట్‌లో కేటాయింపులు, విడుదలలు, ఖర్చుల మధ్య తేడాలు ఉన్నాయని, అనేక శాఖలు నిధులు వినియోగించలేదని విమర్శించారు. ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం కింద ఎక్స్‌గ్రేషియా, కులాంతర వివాహాల ప్రోత్సాహకాలు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. గురుకుల హాస్టళ్లలో విద్యార్థులకు సరైన సదుపాయాలు లేకపోవడం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. దళిత సంక్షేమంపై ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ, మార్చి 22న వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా నిరసనలు చేపడతామని కేవిపిఎస్ పిలుపునిచ్చింది.

## మతసామరస్యానికి ప్రతీకగా రంజాన్ పర్వదిన వేడుకలు



**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) మార్చి 21 :** వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల పరిధిలోని మందిపల్, చౌడాపూర్ గ్రామాలలో మతసామరస్యానికి ప్రత్యేకగా జరుపుకునే రంజాన్ పర్వదిన వేడుకలను ముస్లిం సోదరులు ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. మందిపల్, చౌడాపూర్ గ్రామలలో సర్పంచ్లు నాగరాజు యాదవ్, పరిగి నవీన్ కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అశోక్ కుమార్ తెలంగాణ పంచాయతీ రాజ్ చాంబర్ రాష్ట్ర కార్యదర్శి మందిపల్ వెంకట్ ముస్లిం సోదరులుకు రంజాన్ శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో మనిషా నవీన్, వార్డ్ మెంబర్లు చందు, విజయ్ కుమార్, నర్సింలు, కుమార్, సాయి, యాదయ్య తదితరులు పాల్గొనడం జరిగింది.